క్లుప్తంగా...

కరాటే పోటీల్లో చర్లపల్లి విద్యార్థుల ప్రతిభ



కుషాయిగూడ: నగరంలో గస్‌ఫౌండ్రీలో జరిగిన జాతీయస్థాయి కరాటే పోటీల్లో చర్లపల్లికి చెందిన విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. కరాటే మాస్టర్ బుడిగే రవికుమార్‌గౌడ్ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన బ్రాహ్మణి, భవిష్య, తేజస్వీ, అద్విక్‌రెడ్డి, కుషాల్, నిర్వీ కార్తీక్ బంగారు పతకాలు సాధించగా కారుణ్య, గౌతమ్, సర్వేశ్వర్ వెండి పతకాలు సాధించినట్లు రవికుమార్ తెలిపారు. ట్రోఫీతో పాటు ప్రశంస పత్రాలను అందుకున్నట్లు పేర్కొన్నారు.

అధికారులు అప్రమత్తంగా ఉండాలి

మల్లాపూర్: వర్షాలు కురుస్తున్న వేళ అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి సూచించారు. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో డివిజన్ పరిధిలోని మీనానగర్, బ్రహ్మపురికాలనీలో లోతట్టు ప్రాంతాలను అధికారులతో కలిసి పరిశీలించారు. ముంపు ప్రాంతాల్లో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ డీఈ రూప, ఏఈ స్రవంతి, వర్క్‌ఇన్‌స్పెక్టర్ భిక్షపతి తదితరులు ఉన్నారు.

బోడుప్పల్: రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలని బోడుప్పల్ కమిషనర్ జి.వేణుగోపాల్ రెడ్డి అన్నారు. వర్షాల కారణంగా చేపట్టబోయే చర్యల నిమిత్తం మంగళవారం ఆయన పారిశుద్ధ్య అధికారులు, ఇంజినీరింగ్ అధికారులు, వర్క్ ఇన్‌స్పెక్టర్లు, జవాన్స్, వార్డు ఆఫీసర్లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ తెరిచి ఉన్న మ్యాన్‌హోల్స్, నాలాల దగ్గర, రోడ్లపై భారీ గుంతలు ఉన్న చోట ప్రమాద సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. అనుమతి లేకుండా భద్రత ప్రమాణాలు పాటించకుండా రోడ్డు తవ్విన వారిపై చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పాడైపోయిన మ్యాన్‌హోల్స్‌ను వెంటనే పునరుద్ధరించాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. వర్షాల కారణంగా ప్రజలకు ఎలాంటి ఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

నేడు లెఫ్టినెంట్ కల్నల్ వినయ్ భానురెడ్డి విగ్రహావిష్కరణ

మల్కాజిగిరి: విధి నిర్వహణలో అమరుడైన మల్కాజిగిరి నివాసి లెఫ్టినెంట్ కల్నల్ వినయ్ భానురెడ్డి విగ్రహావిష్కరణ బుధవారం ఉదయం 10 గంటలకు మౌలాలి జెడ్‌టీసీ క్రాస్ రోడ్స్‌లో జరుగుతుందని ఆయన తండ్రి లయన్ నర్సింహరెడ్డి తెలిపారు. కార్యక్రమానికి స్థానిక ప్రజాప్రతినిధులు హాజరవుతారన్నారు.

ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి



మాట్లాడుతున్న మల్కాజిగిరి ఇన్‌చార్జి డీసీపీ గిరిధర్, పోలీసు అధికారులు

ఉప్పల్: ప్రతి సంవత్సరం భాగ్యనగరంలో వైభవంగా నిర్వహించే గణేష్ ఉత్సవాలు మతసామరస్యానికి ప్రతీక అని మల్కాజిగిరి ఇన్‌చార్జి డీసీపీ గిరిధర్ అన్నారు. వినాయక మండప నిర్వాహకులు, ఉత్సవ కమిటీలు, కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్లతో డివిజన్ స్థాయి అవగాహన కార్యక్రమాన్ని ఉప్పల్‌లోని జయచంద్ర గార్డెన్‌లో నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన డీసీపీ గిరిధర్ మండప నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించాలని అన్నారు. కార్యక్రమంలో మల్కాజిగిరి ఏసీపీ నరేష్‌రెడ్డి, భువనగిరి ట్రాఫిక్ ఏసీపీ ప్రభాకర్‌రెడ్డి ఇన్‌స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాలతోనే సంతృప్తి



నిత్యావసర సరుకులను పంపిణీ చేస్తున్న మాజీ సైనికుడు పి.సత్యనారాయణ

గౌతంనగర్: సేవా కార్యక్రమాలతోనే సంతృప్తి కలుగుతుందని మాజీ సైనికుడు పితాని సత్యనారాయణ అన్నారు. సేవా కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం మిర్జాల్‌గూడ రాజానగర్ కాలనీలోని ఆయన నివాసంలో పేద మహిళలకు ఆయన నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ కొన్ని సంవత్సరాల నుంచి తాను సేవా కార్యక్రమాలు చేస్తున్నానన్నారు. పేద మహిళలకు నిత్యావసర సరుకులు, పేద విద్యార్థులు పెన్నులు, పెన్సిళ్లు, నోట్‌బుక్స్ పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.



గౌతంనగర్‌లో నేలకూలిన చెట్టును తొలగిస్తున్న సిబ్బంది

భారీ వర్షం.. అతలాకుతలం



మత్తడి పోస్తున్న నాచారం హెచ్ఎంటీనగర్ చెరువు



సత్తిరెడ్డినగర్ కాలనీలో పర్యటిస్తున్న కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్



వెంకటాపురంలో కార్పొరేటర్, అధికారులు



అల్వాల్‌లో పలు ప్రాంతాలను పరిశీలిస్తున్న కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్‌రెడ్డి, డీసీ శ్రీనివాస్‌రెడ్డి

అల్వాల్/గౌతంనగర్: అల్వాల్ సర్కిల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో మంగళవారం కురిసిన భారీ వర్షానికి కాలనీలతోపాటు లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. రోడ్లకు ఇరువైపులా మోకాళ్ల లోతు వరద నీరు నిలవడంతో స్థానికులు, వాహనదారులు అవస్థలు పడ్డారు. ప్రధానంగా టెంపుల్ అల్వాల్, పాత అల్వాల్, ఫాదర్ బాలయ్యనగర్, తిరుమల ఎన్‌క్లేవ్, తుర్కపల్లి, మచ్చబొల్లారం, వెంకటాపురం, కానాజీగూడ పరిసర ప్రాంతాల్లో కాలనీల్లోకి భారీగా వరద నీరు చేరింది. అల్వాల్, వెంకటాపురం డివిజన్‌లలో అధిక శాతం ప్రాంతాలు నీట మునిగాయి. సర్కిల్ యంత్రాంగం పటిష్టమైన చర్యలు తీసుకోవాలని, వెంటనే పరిస్థితులను చక్కదిద్దాలని ఆయా ప్రాంతాల ప్రజలు కోరుతున్నారు.

గౌతంనగర్‌లో..

గౌతంనగర్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాలు వరద నీటిలో చిక్కుకున్నాయి. రామాంజనేయనగర్, జీఎల్ఎన్ఎస్‌నగర్, అన్నపూర్ణ సొసైటీ తదితర ప్రాంతాల్లో రోడ్లపై వరద నీరు ప్రవహించింది. గౌతంనగర్ కాలనీలో భారీ చెట్టు నేలకూలింది.



సెయింట్‌ఆన్స్ కాలేజీ వద్ద..

మంగళవారం సర్కిల్ హార్టికల్చర్ అధికారులు సహాయక చర్యలు చేపట్టారు.

భారీగా పారిన వరద నీరు..

మల్కాజిగిరి: ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్ పరిధిలోని షిరిడీనగర్, ఎస్ఎండీసీ కాలనీ, సత్తిరెడ్డినగర్ తదితర కాలనీల్లో భారీగా వరద నీరు పారింది. జీహెచ్ఎంసీ అత్యవసర సిబ్బంది నాలాల్లో వర్షం నీరు సాఫీగా వెళ్లడానికి చర్యలు తీసుకున్నారు. కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్ ముంపు ప్రాంతాల్లో అధికారులతో కలిసి పర్యటించారు. ఏఈ శ్రీకాంత్, వీఐ రజినీకాంత్, నాయకులు బాబు, సత్యనారాయణ తదితరులు ఉన్నారు.



ఓల్డ్ అల్వాల్‌లో ప్రవహిస్తున్న నీరు



అల్వాల్‌లో చెరువును తలపిస్తున్న రోడ్డు దృశ్యం



అల్వాల్‌లో వాహనదారుల ఇక్కట్లు



షిరిడీనగర్ కాలనీలో..



ఎస్ఎండీసీ కాలనీలో..

నలుగురు ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులు



షకీలాబేగం (మల్కాజిగిరి)



వినోద్‌కుమార్ (మల్కాజిగిరి)



మురళీమోహన్ రెడ్డి(అల్వాల్)



హేమలత (అల్వాల్)

మల్కాజిగిరి: మల్కాజిగిరి, అల్వాల్ మండల పరిధిలో పనిచేసే నలుగురు ఉపాధ్యాయులకు జిల్లా పరిధిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డు పొందారు. మల్కాజిగిరి మండల పరిధిలో మౌలాలిలోని ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న షకీలాబేగం, జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో పనిచేస్తున్న పి.వినోద్‌కుమార్, అల్వాల్ మండల పరిధిలోని యాప్రాల్ ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న మురళీమోహన్ రెడ్డి, దొడ్డి అల్వాల్ ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఎస్.హేమలత ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు.

కమిషనర్ ఆకస్మిక తనిఖీ



మేడిపల్లి పీఎస్‌లో అధికారుల పనితీరుపై ఆరా తీస్తున్న కమిషనర్ డీఎస్ చౌహాన్

ఉప్పల్: రాచకొండ పోలీస్ కమిషనర్ డీఎస్ చౌహాన్ సోమవారం అర్ధరాత్రి వివిధ పోలీస్ స్టేషన్లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. వినాయక ఉత్సవాలు సమీపిస్తుండటంతో పాటు కమిషనరేట్ పరిధిలో నేరాల అదుపు, మాదకద్రవ్యాల నియంత్రణే లక్ష్యంగా తనిఖీలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ మేరకు ఉప్పల్, మేడిపల్లి, నాగోల్, ఎల్‌బీనగర్, సరూర్‌నగర్, అబ్దుల్లాపూర్‌మెట్ తదితర పోలీస్ స్టేషన్లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. నైట్ డ్యూటీ అధికారుల పనితీరు, పెట్రోలింగ్, బ్లూకోట్స్ తదితర సిబ్బంది, ఇతర స్థాయి అధికారుల పని తీరును పరిశీలించారు.

సమన్వయంతో పనిచేయాలి

కుషాయిగూడ: అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేసి గణేష్ ఉత్సవాలను సమర్థవంతంగా నిర్వహించాలని మల్కాజిగిరి ఎస్ఓటీ డీసీపీ గిరిధర్ అన్నారు. మంగళవారం రాధిక చౌరస్తాలోని స్వాగత్‌గ్రాండ్‌లో జీహెచ్ఎంసీ, ఆర్అండ్‌బీ, ఎలక్ట్రికల్, ఆర్‌టీసీ, ఫైర్, హెల్త్, రెవెన్యూ విభాగాలతో పాటు గణేష్ ఉత్సవ సమితి సభ్యులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గతేడాది జరిగిన పొరపాట్లు తిరిగి పునరావృత్తం కాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చించారు. చెరువుల వద్ద లైటింగ్‌తో పాటు రోడ్ల మరమ్మతులు చేసి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో మల్కాజిగిరి అడిషనల్ డీసీపీ వెంకటరమణ, కుషాయిగూడ ఏసీపీ వెంకట్‌రెడ్డి, ఇన్‌స్పెక్టర్లు ప్రవీణ్‌కుమార్, మల్లికార్జున్‌రెడ్డి, సీతారాం, నాగరాజు, వివిధ కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మల్కాజిగిరి ఎస్ఓటీ డీసీపీ గిరిధర్, అడిషనల్ డీసీపీ వెంకటరమణ

గంజాయి విక్రేతల అరెస్టు

ఉప్పల్: ఇద్దరు గంజాయి విక్రేతలను అరెస్టు చేసిన ఘటన ఉప్పల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో మంగళవారం చోటుచేసుకుంది. ఎస్ఐ మధుసూదన్ తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. చిలుకానగర్ కుమ్మరికుంటలో నివాసముండే నడిగొండ భరత్(21) సెలూన్ నడుపుతాడు. అంబర్‌పేట ప్రాంతానికి చెందిన చందీశ్వర్(20) ఇద్దరూ స్నేహితులు. వారు గంజాయికి బానిసయ్యారు. తరచూ ధూల్‌పేటకు వెళ్లి గంజాయి కొనుగోలు చేస్తారు. మరికొంత గంజాయిని విక్రయిస్తుంటారు. ఉప్పల్ పోలీసులు మంగళవారం వీటి కమాన్ వద్ద వారిని అదుపులోకి తీసుకున్నారు. 300 గ్రాముల గంజాయి, 2 సెల్ ఫోన్లు, ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. నిందితులను రిమాండ్‌కు తరలించారు.

గురువులకు ఘనంగా సన్మానం

మేడిపల్లి: పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఎస్‌వీఎం హోటల్‌లో పీర్జాదిగూడ, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ల ఆధ్వర్యంలో గురుపూజోత్సవం సందర్భంగా సుమారు వెయ్యి మంది ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులను మంత్రి చామకూర మల్లారెడ్డి, మేయర్ జక్కా వెంకట్‌రెడ్డి, డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్‌గౌడ్, బోడుప్పల్ డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మీరవి గౌడ్, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు సన్మానించారు.

ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైంది

హబ్సిగూడ: ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైందని ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం హబ్సిగూడలో సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం హబ్సిగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్‌రెడ్డిని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. నాయకులు గరిక సుధాకర్, డాక్టర్ బీవీ.చారి, పెంటారెడ్డి, చంద్రమౌళి, నందికంటి శివ, కొంగల శ్రీధర్, జేసీబీ.రాజు పాల్గొన్నారు.



హబ్సిగూడ ప్రధానోపాధ్యాయుడు రవీందర్ రెడ్డిని సత్కరిస్తున్న ఎమ్మెల్యే సుభాష్‌రెడ్డి



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న మంత్రి మల్లారెడ్డి

ఆర్‌యూబీ నిర్మాణానికి చర్యలు తీసుకోండి



డీఆర్ఎంతో చర్చిస్తున్న కార్పొరేటర్ శ్రవణ్

మల్కాజిగిరి: సఫిల్‌గూడ రైల్వే గేట్ మూసివేయడంతో ఇబ్బందులు తగ్గించడానికి ఆర్‌యూబీ నిర్మాణం చేపట్టాలని మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్, రెసిడెంట్ వెల్ఫేర్ అసోషియేషన్ ప్రతినిధులతో కలిసి హైదరాబాద్ డివిజన్ డీఆర్ఎం లోకేష్ విష్ణోయికి వినతిపత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ రైల్వే గేట్ శాశ్వతంగా మూసివేయడంతో సమీప కాలనీవాసులు రాకపోకలు సాగించడానికి ఇబ్బందులకు గురవుతున్నారని, సమస్యను కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో తగిన చర్యలు తీసుకోవాలని లేఖ ఇచ్చారని, దాన్ని డీఆర్ఎంకు అందజేశామన్నారు. జీహెచ్ఎంసీ, రైల్వే ఇంజినీరింగ్ విభాగం అధికారులతో చర్చించి చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో బీటీ శ్రీనివాస్, రాజు, శశికాంత్, రామక్రిష్ణ పాల్గొన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

కుషాయిగూడ: మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా మంగళవారం పలు విద్యాసంస్థల్లో గురుపూజోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కుషాయిగూడలోని సెయింట్ ఆంథోని గ్రామర్ స్కూల్‌లో విద్యార్థులు విద్యాబోధన చేశారు. ప్రధానోపాధ్యాయుడు హర్షవర్ధన్, ఉపాధ్యాయులు శ్రీలత, మాధవి, శ్రీదేవి, పద్మ, మౌనిక, సాయిలక్ష్మీని విద్యార్థులు సత్కరించారు.

జేజీఆర్ స్కూల్‌లో..

బోడుప్పల్: బృందావన్ కాలనీలోని జేజీఆర్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. కరస్పాండెంట్ గంగరాజు, ఇన్‌చార్జి విజయకుమారిని సన్మానించారు.

అల్వాల్ పల్లవి ప్రోగ్రెస్ పాఠశాలలో..

అల్వాల్: పల్లవి ప్రోగ్రెస్ పాఠశాలలో వేడుకలను నిర్వహించారు. అల్వాల్ మండల తహసీల్దార్ సుధా లింగాల, పాఠశాల డైరెక్టర్ మాధవరెడ్డి, ప్రిన్సిపల్ స్వర్ణలత ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.



రైల్వే విభాగంలో పనిచేసిన విశ్రాంత ఉపాధ్యాయులకు సన్మానం

జ్యోతి స్కూల్ ఆధ్వర్యంలో..

గౌతంనగర్: జ్యోతినగర్ కమ్యూనిటీ హాల్‌లో జ్యోతి స్కూల్ ఆధ్వర్యంలో జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం, శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. చిన్నారులు రాధాకృష్ణుల వేషధారణలో అలరించారు. స్వాతంత్ర్య సమరయోధురాలు, మాజీ విశ్రాంత ఉపాధ్యాయురాలు సీతమ్మ(85)ను ఘనంగా సన్మానించారు. పాఠశాల కరస్పాండెంట్ జి.లక్ష్మీ, బీఆర్ఎస్ నాయకులు మేకల రాముయాదవ్, జి.మణిహార్, పల్లవి లక్ష్మీ పాల్గొన్నారు.

రిటైర్డ్ టీచర్స్ సంఘం ఆధ్వర్యంలో..

మల్కాజిగిరి: ఉపాధ్యాయ దినోత్సవాన్ని మల్కాజిగిరి, ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్లలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. దక్షిణ మధ్య రైల్వే విభాగం రిటైర్డ్ టీచర్స్ సంఘం ఆధ్వర్యంలో టీచర్స్ డేని జరుపుకున్నారు. నాగేశ్వరరావు, మాధవరావు, కోమిట్ల విజయప్రసాద్‌రెడ్డి, రవి, వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.



కుషాయిగూడలోని సెయింట్ అంథోని హైస్కూల్‌లో..



జేజీఆర్ స్కూల్‌లో కరస్పాండెంట్ దంపతులను సన్మానిస్తున్న విద్యార్థులు



జ్యోతి హైస్కూల్‌లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

సాక్షి
మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, శ్రద్ధాంజలి, వర్ధంతి, జయంతి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, నోటీసులు, బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక కొరకు సంప్రదించండి.
9912220376 9912225470
9912220571 9505507657